


ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య
♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

సోమవారం, 1 జనవరి 2024 — 5 పేజీలు

## గంజాయిభారీ నుండి యువతను కాపాడాలి

**-గంజాయిని పూర్తిగా అరికట్టాలి**
**-పోలీసులు గ్రామ గ్రామాన అవగాహన సదస్సులు నిర్వహించాలి**
**-భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ డిమాండ్**



**ఆసిఫాబాద్ ప్రతినిధి 31 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా రోజురోజుకు గంజాయి మహమ్మారి రాజ్యమేలుతుంది, జిల్లాలో ఉన్న యువకులను టార్గెట్ చేసుకొని గంజాయి స్మగ్లర్లు విచ్చలవిడిగా ఇతర రాష్ట్రాల నుంచి సరఫరా చేసి జిల్లాలో వ్యాపారం చేస్తున్నారు, రోజు గంజాయి మహమ్మారి గ్రామాలలో రాజ్యమేలుతుంది, విచ్చలవిడిగా స్మగ్లర్లు రాత్రి సమయంలో గంజాయిని గ్రామాల పట్టణ అనే భేదం లేకుండా అమ్ముతున్నారు వారి టార్గెట్ యువత పైన దీంతోపాటు జిల్లాలో డ్రగ్స్ దందా కొనసాగుతుంది, జిల్లా గంజాయి డ్రగ్స్ అరికట్టడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారు, ఇది ఆసర చేసుకొని గంజాయి స్మగ్లర్లు జిల్లా మీద పడి వ్యాపారం చేస్తున్నారు, యువత పూర్తిగా గంజాయి భారీన పడి బానిస అవుతున్నారు, వారిని కాపాడేసిన బాధ్యత పోలీసులపైన గంజాయి స్మగ్లర్లనీ దొరకపట్టి పీడి యాక్టు నమోదు చేసి జైలుకు పంపించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గేడం టీకానంద్ గోదిసెల కార్తిక్ జిల్లా కోశ అధికారి రాజ్ కుమార్ ఉప అధ్యక్షులు పురుషోత్తం జిల్లా సహాయ కార్యదర్శి వడ్లురి శ్రీకాంత్ తది తరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవమైై .... ఏం లాభం

**-పంచాయతీ నజరానా ఇప్పట్లో అందేనా..?**
**-మరో 30 రోజుల్లో ముగుస్తున్న పంచాయతీల గడువు**
**-రావాల్సిన నిధులు రూ.కోటి ముప్పై లక్షలు..**
**-మండలంలో 13 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం**

**నేరడిగొండ,31 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

నేరడిగొండ మన నేస్తం,గ్రామ పంచాయతీ ఎన్నికల ముందు ఏకగ్రీవాల కోసం ప్రభుత్వం హడావుడి చేసిన ప్రోత్సాహక నిధులు మాత్రం అందించకపోవడంపై ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. ప్రభుత్వం కనీసం నిధులు ఇస్తుందా లేదా అనే విషయమై కూడా స్పష్టత లేకుండానే ఐదేళ్లు గడిచిపోనున్నాయి. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు రూ.10లక్షల చొప్పున ప్రోత్సాహక నిధులు ఇస్తామని ప్రకటించారు. ప్రస్తుతం ఆర్థిక సంఘం నిధులు, నియోజకవర్గ అభివృద్ధి నిధులతో గ్రామపంచాయతి కార్యాలయము పల్లెల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఏదో సమయంలో నిధులు విడుదలవుతాయని ఏకగ్రీవ పంచాయతీ పాలకవర్గాలు దాదాపు మూడు నెలలు తక్కువ ఐదేళ్లుగా ఎదురు చూస్తునే ఉన్నాయి.పంచాయతీల నిధులు సరిపోక నిర్వహణ వ్యయంతో సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థిక సంఘం నిధులు నేరుగా పంచాయతీ ఖాతాల్లోకి జమ




కానుండడంతో సర్పంచులకు కొంత ఊరట కలగనుంది. శాసనసభ ఎన్నికల సమయంలో నైనా ప్రోత్సాహక నిధులు విడుదల అవుతాయనే సర్పంచుల ఆశ ఆవిరైపోయింది. 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నేరడిగొండ మండలంలో 32 పంచాయతీలకు గాను 13 చోట్ల పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అందుకు వాటికి రూ.కోటి ముప్పై లక్షల, ప్రోత్సాహక నిధులు మంజూరు చేయాల్సి ఉండగా, నేటికీ అందకపోవడంతో పాలకవర్గం ఏ అభివృద్ధి పనులు చేయలేకపోతోంది. నేరడిగొండ మండలంలో బొందిడి, రోల్ మామడ,చిన్న బుగ్గారం, వాంకిడి, నాగ మాల్యాల్, లఖంపూర్,అరేపల్లి, కొరటికల్ కె, యాపల్ గూడ,కుంటాల బి,రాజురా,కుంటాల కె, లింగట్ల,గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. గతంలో గ్రామ పంచాయతీలకు ప్రోత్సాహం కిందప్రభుత్వం రూ.7 లక్షలు అందజేస్తే దీనిని తెలంగాణ ప్రభుత్వరూ. 10లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి అదనంగా ఎమ్మెల్యే నిధులు కూడా కేటాయిస్తామని హామీఇచ్చారు. ఎమ్మెల్యే నిధులు కేటాయింపులు కొంత మేరకు ఆశాజనకంగానే ఉన్నా 10లక్షల ప్రోత్సాహం కోసం ఎదురుచూడక తప్పడంలేదు. అప్పటి పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ గ్రామాల అభివృద్ధికి సంబంధించి వివిధ శాఖల నుంచి భారీగా నిధులను విడుదల చేయించారు. నియోజకవర్గంలో బ్రిడ్జిలు, రోడ్లు,సెంట్రల్ లైటింగ్ వంటివే కాకుండా పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కానీ గ్రామాల్లో ట్రాక్టర్ల బకాయిలు చెల్లింపులతో పాటు స్థానిక అభివృద్ధి పనులకు మాత్రం సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారు. బిల్లులు రాకపోవడంతో సర్పంచులు ఆందోళనలు చెందుతున్నారు.ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే నెల రోజుల్లో అభివృద్ధి పనులు చేసిన వాళ్లమవుతామని సర్పంచులు భావిస్తున్నారు.

## మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం కృషి చేస్తాం-డా.పాల్వాయి హరీష్ బాబు

**కౌటాల డిసెంబర్ 31 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని శీర్ష గ్రామంలో ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాత తొలిసారి విచ్చేసిన డా.పాల్వాయి హరీష్ బాబును గ్రామస్తులు ఆదివారం ఘనంగా సత్కరించారు.అనంతరం బీరప్ప దేవుని గుడి వద్ద పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరుముల ప్రాంతాల అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బండి రాజేందర్ గౌడ్, మిథున్ కవిరాజ్,పెద్దపల్లి భీమన్న, పులిబోగి బండు రావు,ఎగ్గెటి శంకర్,వడ్డే అశోక్,మేకల తిరుపతి,మేకల వెంకటేష్,సెండే శ్రీనివాస్,ఎల్ములే మధుకర్,ప్రవీణ్,గుంటకుమార్,ఆదేచందు,ఎగ్గెటి పర్వతాలు,తిరుపతిగౌడ్,రాచకొండ సాయి,పుల్లబోయిన వెంకటేష్, మైధం తిరుపతి, చందన్మడే తిరుపతి,మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ

## జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి ఓదెలు

**మందమర్రి టౌన్, 31 డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్.**

కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదని, కళలను కళాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని మంచిర్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి ఓదెలు అన్నారు. శనివారం పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా జిల్లా సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షుడు కొమ్మెర విశ్వేశ్వర శర్మ రంగస్థలం పూజ నిర్వహించగా ప్రముఖ శాస్త్రీయ నృత్య శిక్షకురాలు ఎం.కిరణ్మయి నటరాజ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సహించేందుకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా కళాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆమె అభినందించారు. వివిధ జిల్లాల నుండి వచ్చిన 60 మంది కళాకారులు తమ ప్రదర్శనలతో ఆద్యంతం ప్రేక్షకులను కట్టిపడేశాయి. శనివారం సాయంకాలం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో క్రేజీ స్టార్ ఆఫ్ ది ఇయర్ - 2023 అవార్డును ప్రముఖ నాసా సైంటిస్ట్ ఒడ్డె శ్రీనివాస్, ( అమెరికా) ప్రముఖ సినిమాటోగ్రాఫర్ (హరీష్ పటేల్ జగిత్యాల) ఎడిటర్ ఆదర్శ పటేల్ (జగిత్యాల)లకు అందించారు. లిటిల్ క్రేజీ స్టార్ - 2023 అవార్డును శర్మిష్ట అశ్వత్ రామకృష్ణాపూర్, హైదరాబాద్ కు చెందిన



సాయి సౌందర్య, సహన్య లకు అందించారు. ప్రత్యేక ఆకర్షణగా విచ్చేసిన యూట్యూబ్ స్టార్స్ వర్షిని వర్మని, నీతూ క్వీన్, రాజ్ కుమార్ లను అతిథులు ఘనంగా సత్కరించారు. అంతరం రాష్ట్రస్థాయి పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ అధ్యక్షులు పులిపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్, ఏఐటియూసి ఏరియా కార్యదర్శులు సలేంద్ర సత్యానారాయణ, దాగం మల్లేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జె. రవీందర్, తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకుడు అంతడుపుల నాగరాజు, మంచిర్యాల జిల్లా సాంస్కృతిక సమాఖ్య కార్యదర్శి బి. శంకరి, బిఆర్ఎస్ మహిళా నాయకురాల్లు ఉప్పులేటి గోపిక, తోకలనిరోష, సమిండ్ల లక్ష్మి, సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ రేగుంట చంద్రశేఖర్, మంచిర్యాల జిల్లా నృత్య కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు రాకం సంతోష్, సీనియర్ డాన్స్ మాస్టర్స్ గొరేష్, నీలాల శ్రీనివాస్, రామగిరి అర్జున్, రిథమ్ సది, ఉడుత సాగర్, ఉప్పులేటి ప్రవీణ్ కుమార్, క్రేజీ విజయ్, అసం కళ్యాణ్, పులిపాక దినేష్, అంజలి, దాసరి రాజనర్సు, నెరువట్ల రాజలింగు, బైరం రాము, ఎంబడి సమ్మయ్య, పవన్ కుమార్, మోయ్య రాంబాబు, పెసరి రవి తదితరులు పాల్గొన్నారు.




### అంజనీపుత్ర ఆధ్వర్యంలో

# అంబరాన్నంటిన సంబరాలు

**మంచిర్యాల, 31 డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్.**

2024 నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం, అష్ట ఐశ్వర్యాలతో విరాసిల్లాలని అంజనిపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా జైపూర్ దుబ్బపల్లిలోని డైమండ్ సిటీ వేదికగా నూతన సంవత్సర




వేడుకలను నిర్వహించారు. యావత్ అంజనీపుత్ర సంస్థ కుటుంబ సభ్యులు, అభిమానులు అపూర్వ రీతిలో నృత్యాలతో కొత్త ఆశలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. విద్యుత్ వెలుగులు టపాసుల మోతలతో యువత కేరింతల నడుమ నూతన సంవత్సర సంవత్సర స్వాగత వేడుకలు ప్రారంభమయ్యాయి. బాణసంచా వెలుగుల్లో శోభాయమానంగా మెరిసిపోతు, విద్యుత్ దీప కాంతుల్లో దగదగలాడాయి. ఈ సందర్భంగా అంజనిపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి మాట్లాడుతూ గత ఏడాది స్మృతులను గుర్తు చేసుకుంటూ కొత్త సంవత్సరంలో అంతా మంచే జరగాలని ఆకాంక్షించారు. అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ రంగంలో ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా గొప్పపేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవడం అదృష్టమని అన్నారు. నిరంతరాయంగా జిల్లా వ్యాప్తంగా సేవా కార్య క్రమాలు విస్తృతస్థాయిగా నిర్వహించుకోవడంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం మరువలేనిదని పేర్కొన్నారు. అనంతరం చైర్మన్ గుర్రాల శ్రీధర్ కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజనీపుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, డైరెక్టర్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నిధుల దుర్వినియోగంపై

# విచారణ చేపట్టాలి

**నిర్మల్, డిసెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రతిపక్ష బీజేపీ కౌన్సిల్ సభ్యులు నిధుల దుర్వినియోగంపై కమిషనర్, డీఈలను ప్రశ్నించారు. అవినీతిలో రాష్ట్రంలోనే మొట్టమొదటి స్థానంలో నిర్మల్ మున్సిపాలిటీ నిలుస్తుందని ఆరోపించారు. నిధులు దుర్వినియోగంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కౌన్సిల్ అనుమతి లేకుండా నిధులను ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు.





# మన్ కి బాత్ కార్యక్రమాన్ని టీవీలో చూసిన బిజెపి నాయకులు

**ఖానాపూర్ సెంబర్ 31 సూర్య మేజర్ న్యూస్**



ప్రధాని మోదీ గారిచే నిర్వహింపబడుతున్న మన్ కీ బాత్ 108 వ భాగాన్ని 239 వ బూత్ లో గల బీజేపీ సీనియర్ నాయకులు పోద్దుటూరి గోపాల్ రెడ్డి ఇంట్లో ఆదివారం వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్,మన్ కీ బాత్ ప్రముఖ్ ఇనుముల స్వామి,పట్టణ ప్రధాన కార్యదర్శి మామిడాల సుధాకర్, మండల ఉపాధ్యక్షులు ఏనుగందుల రవి, ఐటీ సోషల్ మీడియా కన్వీనర్ నల్లూరి శ్రీధర్,సీనియర్ నాయకులు దాదే మల్లయ్య, పరమేష్ గౌడ్,బీజేవైఎం నాయకులు కీర్తి మనోజ్, జెట్టి సురేందర్,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమము ను ప్రజలందరూ చూసి,ప్రధాని చెప్పిన మాటలను ఆచరించాలని అన్నారు.

సూర్య



# పత్తికి మద్దతు ధర పెంచాలి

## -రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పరి ప్రభాకర్
## -మద్దతు ధర లేక నష్టపోతున్న పత్తి రైతులు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 31 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**



పత్తికి మద్దతు ధర లేక రైతులు చాలా నష్టపోతున్నారని వెంటనే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి కి మద్దతు ధర పెంచాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పరి ప్రభాకర్ అన్నారు ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పత్తికి మద్దతు ధర లేక రైతులు చాలా నష్టపోతున్నా రని, గత సంవత్సరం ప్రైవేట్ వ్యాపారులు క్వింటాల్ పత్తికి 9,000 నుండి 10000 వరకు ధర పెట్టారన్నారు, కానీ ఈ సంవత్సరం 6500 నుండి 7000 వరకు ప్రైవేట్ వ్యాపారులు పెడుతున్నారని, సిసిఐ రేటు క్వింటాల్ పత్తికి 7020 ఉన్న సీసీఐ అధికారులు తేమ శాతం ఎక్కువ చూపిస్తూ 6,800 నుంచి 7000 రూపాయలా వరకే పెడుతున్నారన్నారు, ఇందులో సిసిఐ అధికారుల చేతివాటం కూడా ఎక్కువగా నడుస్తుందని వీరికి ఒక్కో వాహనానికి 500 నుండి 1000 రూపాయలు చెల్లిస్తే తేమ శాతం తక్కువ చూపిస్తున్నారని లేకుంటే తేమ ఎక్కువ శాతం చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,దీంతో రైతులు చాలా.నష్టపోతున్నారని అన్నారు,అలాగే గత సంవత్సరం కంటే ఈ ఏడాది విత్తనాలు,ఎరువులు,మందుల ధరలు.ఎక్కువగా పెరగాయని దీంతో పత్తి రైతులకు పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు,వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్చించుకొని పత్తికి క్వింటాలుకు పదివేల రూపాయల మద్దతు ధర పెంచి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు విరివేంట రైతు సంగ నాయకులు నంది తిరుపతి, వెంకటేశం,లసుమయ్య ,తదితరులు ఉన్నారు.

# ఆధ్యాత్మిక మార్గంలో మానసిక ప్రశాంతత.ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్డిసెంబర్ 31 సూర్య మేజర్ న్యూస్,**



ఆధ్యాత్మిక మార్గంలో మానసిక ప్రశాంతత. ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ మురళీకృష్ణ ఆలయంలో సుందర సత్సాంగ్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మీ అందరి సహకారంతో మీరూ చేసిన ప్రార్థనాలతో నేను ఎమ్మెల్యే అయ్యాను అని అన్నారు. మనిషి ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణిస్తే అన్ని సమస్యలపై పరిష్కారాలు దొరుకుతాయని అన్నారు. గురువు ఆధ్వర్యంలో చేసే సాధనకు కచ్చితంగా ఫలితం లభిస్తుంది అన్నారు. ఎమ్మెల్యే అయిన తరువాత హైదరాబాద్ వెళ్ళిన సందర్భంలో పూజ్య గురూజీ, జన్మదిన వేడుకలు జరుగుతున్నాయని తెలిసిన వెంటనే ఆయన దర్శనం చేసుకోవాలన్న ఉద్దేశ్యంతో అన్ని అపాయింట్మెంట్ లు రద్దు చేసి ఆశ్రమానికి వచ్చనన్నారు. గురువు దర్శనభాగ్యం కలిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# విద్యార్థులు ఉన్నత చదువులు,చదివి భవిష్యత్తులో మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలి..జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ఆదిలాబాద్, డిసెంబర్ 31 సూర్య మేజర్ న్యూస్ :**



విద్యార్థులు ఉన్నత చదువులు,చదివి భవిష్యత్తులో మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ద్వారా ఎస్సి విద్యార్థిని,విద్యార్థులకు కృషల్ వెల్ఫేర్ ఫండ్ క్రింద మంజూరైనా ల్యాప్ టాప్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రతీక్ (ఐఐటి.తిరుపతి), శ్రేయ,వంశీ(ఎన్ఐటి.వరంగల్),సుమిత్ (ఐఐఐటి.బాసర) ఇంజనీరింగ్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ,బాగా చదివి మంచి ఉద్యోగాలను సంపాదించి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని అన్నారు. తల్లిదండ్రులను మర్చిపోకుండా వారికి, జిల్లాకు మంచి పేరును తీసుకురావాలన్నారు. విద్యార్థులు ఫోన్లను, ల్యాప్ టాప్లను మంచి విషయాలకు,చదువుకు సంబంధించిన వాటికీ మాత్రమే వినియోగించాలని సూచించారు.ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా కృషియల్ వెల్ఫేర్ ఫండ్ క్రింద, తల్లిదండ్రుల ఆదాయం 5 లక్షలు ఉన్నవారు అర్హులని కలెక్టర్ ఈ సందర్బంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారిని బి. సునీత కుమారి, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైల్వే బ్రిడ్జి పనులు పరిశీలించిన మంచిర్యాల ఎమ్మెల్యే



**మంచిర్యాల్ టౌన్,డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రైల్వే బ్రిడ్జ్ పైన రోడ్డు మరమ్మత్తుల పనులను స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు ఆదివారం పరిశీలించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు నాణ్యత పైన పలు సూచనలు చేశారు ఎట్టి పరిస్థితుల్లో నాణ్యతలో ఎలాంటి లోపం ఉండకూడదని వారికి సూచించారు పనులు త్వర త్వరగా పూర్తయ్యేలా చూడాలని వారికి ఆదేశించారు. ఈ పరిశీలనలో ఎమ్మెల్యేతో పాటు మంచిర్యాలపట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తూముల నరేష్ ఇతర కాంగ్రెస్ నాయకులతో పాటు అధికారులు ఉన్నారు.

## బెల్లంపల్లిలో ఏఐటీయూసీ విజయోత్సవ ర్యాలీ




**బెల్లంపల్లి డిసెంబర్ 31 సూర్య మెజార్ న్యూస్ .**

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయఢంకా మోగించడంతో ఆదివారం బెల్లంపల్లిలో సీపీఐ, ఏఐటీయూసీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. సీపీఐ కార్యాలయం నుంచి రామాటాకీస్ చౌరస్తా, పాత బస్టాండ్ మీదుగా కొనసాగింది. బాణాసంచా కాల్చుతూ ర్యాలీ పెద్దఎత్తున నిర్వహించారు. నరసయ్య మాట్లాడుతూ కార్మికులు తమపై ఉంచిన నమ్మకాన్ని తప్పకుండా నెరవేస్తామని కార్మికుల పక్షాన నిలబడి కార్మికులకు రావాల్సిన హక్కులను సాధించుకునే వరకు పోరాడుతామని వారు అన్నారు కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వెంకటస్వామి, నరసయ్య, మల్లేష్, తిరుపతి గౌడ్ కార్మికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి
## యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్ .

**బెల్లంపల్లి డిసెంబర్ 31 సూర్య అమెజాన్ న్యూస్.**

బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా నుండి మంచిర్యాల మందమర్రి భీమిని కన్నెపల్లి వేమనపల్లి దహగం మండలాల ఆటో డ్రైవర్లతో ఆదివారం సమావేశం ఏర్పాటు చేసి నూతనగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీల్లో భాగంగా ఉచిత మహిళ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్ల పొట్ట కొట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించింది రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటోడ్రైవర్లు ఉపాధి కోల్పోయారు కుటుంబ సభ్యులతో రోడ్డుపై నిల్చవలసిన దుస్థితి ఏర్పడింది దృష్టిలో పెట్టుకొని కుటుంబ పోషణ కోసం అర్హత కలిగి ఉన్న ఆటో డ్రైవర్లకు ప్రతినెల ఆర్థిక సహాయం 15వేల రూపాయలు 50 సంవత్సరాలు పైబడి ఉన్న ఆటో డ్రైవర్ కు 5000 రూపాయల ఫించిని ఇవ్వాల్సిందిగా కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం ఉచిత మహిళా బస్సు సౌకర్యం వల్ల చాలా మంది ఆటో కుటుంబాలు రోడ్డున పడ్డాయి ఉచిత మహిళా బస్సు సౌకర్యానికి ఆటో డ్రైవర్ల వ్యతిరేకులం కాదు ప్రతి ఒకరికి ఉచిత బస్సు సౌకర్యం



కాకుండా 60 సంవత్సరాలు పైబడి ఉన్న మహిళలకు విద్యార్థులకు వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోకి తీసుకొస్తే బాగుంటుంది వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
సోమవారం,1 జనవరి 2024

## కంపెనీ క్వార్టర్ల ముందు షెడ్లు యాజమాన్యమే నిర్మించి ఇవ్వాలి

**- ఐ ఎన్ టి యు సి శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జె శంకర్రావు**

**శ్రీరాంపూర్, డిసెంబర్ 31, సూర్య మేజర్ న్యూస్:**
సింగరేణి ఏరియాలో కార్మికులకు కేటాయించిన క్వార్టర్లు కార్మిక కుటుంబాలకు సరిపోవడం లేదు, దీని వలన కార్మిక కుటుంబాలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్మిక కుటుంబాల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సింగరేణి యాజమాన్యం కార్మికులకు కేటాయించిన క్వార్టర్ల ముందు షెడ్లు నిర్మించి ఇవ్వాలని ఐ ఎన్ టి యు సి శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జట్టి శంకర్రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికుల అవసరాల దృష్ట్యా కంపెనీ క్వార్టర్ల ముందు వారి సొంత ఖర్చులతో షెడ్లను నిర్మించుకుంటుంటే అధికారులు ఎస్ & పిసీ సిబ్బందితో వాటిని కూలగొట్టడం సరికాదని ఆయన పేర్కొన్నారు.దీనిని ఐ ఎన్ టి యు సీ తీవ్రంగా ఖండిస్తుంది, అనికార్మికులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు కంపెనీ కట్టించి ఇవ్వాల్సి ఉండగా, ఇది చేయకుండా పైగా కార్మికులు సొంతంగా నిర్మించుకుంటే, దానిని యాజమాన్యం అడ్డుకోవడాన్ని ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ ద్వారా ప్రభుత్వం, యాజమాన్యం దృష్టికి తీసుకొని వెళ్తామని ఐ ఎన్ టి యు సి శ్రీరాంపూర్ బ్రాంచ్ ద్వారా కార్మికులకు తెలియజేస్తూ ఇకనుండి కార్మికులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కార్మికులకు ఐఎన్టియుసి అండగా ఉంటుందని కార్మికుల పక్షాన పోరాడుతుందని అన్నారు.

## గజ్జలమ్మ దేవికి బంగారు హారం కానుక ఇచ్చిన భక్తులు



**కుంటాల,డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్**
కుంటాల మండల కేంద్రంలోని గజ్జలమ్మ దేవికి ఆదివారం మానాజీ సిద్దిరం లక్ష్మణ్ కుటుంబీకులు 10 గ్రాముల బంగారు హారాన్ని కానుకగా ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సమక్షంలో గజ్జలమ్మ దేవికి హారాన్ని సమర్పించారు.అనంతరం ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సంజీవ రావు ఆశ నిర్మల దంపతులను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**బెల్లంపల్లి టౌన్ ,డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్**
చెన్నూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సంజీవ రావు ఆశ నిర్మల దంపతుల షష్టిపూర్తి, ఆశ నిర్మల జన్మదినం సందర్భంగా ఆదివారం వారి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరీ స్వామి,మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు,వారివెంట డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి గేల్లి జయరాం యాదవ్, బ్లాక్ ప్రెసిడెంట్ అధ్యక్షులు మహమ్మద్ అఫ్జల్, యువజన కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా సోషల్ మీడియా కో'ఆర్డినేటర్ బాలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




## గట్టు మైసమ్మ తల్లికి ఎమ్మెల్యే పూజలు



**భైంసా,డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్**
భైంసా పట్టణంలోని గట్టు మైసమ్మ తల్లి ఆలయాన్ని ఆదివారం ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గట్టు మైసమ్మ ఆలయ అభివృద్ధికి తాను పాటుపడతానని అన్నారు. ఆలయానికి మెట్ల నిర్మాణం తో పాటు,ఇతర అభివృద్ధి పనులు చేపడతానన్నారు.మైసమ్మ తల్లి దయవల్ల ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి.గంగాధర్,బైంసా పట్టణ బిజెపి అధ్యక్షులు మల్లేష్,రిటైర్డ్ వైద్యాధికారి పోశెట్టి,డాక్టర్ ముత్యం రెడ్డి,కౌన్సిలర్ రావుల పోశెట్టి,మాజీ సర్పంచ్ తో పాటు పలువురు ఉన్నారు.

## నేటి హంపోలి గ్రామ అయోధ్య రామయ్య పల్లకిల ఊరేగింపు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**-బిజెపి భైంసా మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు బి. రాజేశ్వర్ పటేల్**

**భైంసా,డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్**



భైంసా మండలంలోని హంపోలి గ్రామంలోని రావి చెట్టు వద్ద సోమవారం ఉదయం 8 గంటలకు అయోధ్య రామ మందిరం యొక్క తలంబ్రాల పల్లకి ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందని బిజెపి భైంసా మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు బి.రాజేశ్వరరావు పటేల్ అన్నారు.అంతేకాకుండా ఈ కార్యక్రమానికి గ్రామ మహిళలు మంగళ హారతులతో పాల్గొనాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు,పెద్దలు పాల్గొని భజన సంకీర్తనలతో కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించాలని సూచించారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఓదార్పు.

**భైంసా,డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్**
భైంసా పట్టణ వ్యాపారవేత్త సంతోష్ మాతృమూర్తి ఇటీవలే స్వర్గస్తులయ్యారు.విషయం తెలుసుకున్న ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విట్టల్ రెడ్డి బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి వారిని ఓదార్చారు. వీరితో భైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పిప్పర కృష్ణ, మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, పద్మశాలి సంఘం అధ్యక్షులు సట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## సమాజ సేవలో సాప పండరి



**కుబీర్,డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్**
కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ సాప పండరి సమాజ సేవలో భాగస్వాములు అవుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.వృత్తి రీత్యా ప్రైవేటు ఉపాధ్యాయునిగా జీవితం కొనసాగిస్తూనే తన గ్రామంలో,సమాజంలో ఉన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వాటి పరిష్కారానికై పాటుపడుతున్నారు.కుబీర్ మండల కేంద్రంలోని బస్టాండ్ లో నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్ల వల్ల ప్రయాణికులు పడే పాట్లను చూసి చలించి డిపో మేనేజర్ కు ఆ విషయాన్ని చెప్పి వాటి మరుగుదొడ్ల మరమ్మత్తులకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా గ్రామంలో స్మశాన వాటికలో కొనసాగుతున్న ఫ్లోరింగ్ పనులలో కూలీలు పనిలో లేని సమయంలో తానే స్వయంగా ఫ్లోరింగ్ కు నీరు పడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

## నర్సాపూర్ (జి)లో ఘనంగా దేవుని చెరువు జాతర



**నర్సాపూర్(జి),డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్**
నర్సాపూర్ (జి) మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో దేవుని చెరువు జాతర ఘనంగా నిర్వహించారు.ఈ జాతరకు వేలాది సంఖ్యలో భక్తులు వివిధ మండలాల నుండి వచ్చి అక్కడే వంటలు నిర్వహించుకొని స్వామివారికి నైవేద్యం సమర్పించారు.ఆలయ వేద పండితులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదలను అందజేశారు.జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు సిబ్బంది, ఎన్ సి సి విద్యార్థులు,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## అయ్యప్ప స్వాముల సేవలో కుంటాల ఎస్సై

**కుంటాల,డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్**
కుంటాల మండల ఎస్సై హన్మండ్లు మండల కేంద్రంలోని అయ్యప్ప స్వాముల సన్నిధానంలో వారికి అల్పాహారాన్ని అందించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు సన్నిధానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కుంటాల ఎస్సై కి తీర్థ ప్రసాదాలను అందించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు కడార్ల హరిప్రసాద్,తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యలను పరిష్కరిస్థాం ఏటిసియుసి నాయకులు

## -నల్ల నేలపై ఎర్రజెండా






**బెల్లంపల్లి టౌన్ ,డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో సీపీఐ అనుబంధ సంఘం ఏఐటీయూసీ కి ఘన విజయం అందించిన కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో ఆదివారం బెల్లంపల్లి పట్టణంలో తిలక్ స్టేడియం నుండి కాంట చౌరస్తా వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కామ్రేడ్ భగత్ సింగ్,కామ్రేడ్ మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్,అంబెడ్కర్ విగ్రహాలకు పూలమాలలువేసినివాళులర్పించారు. ఈసందర్భంగా సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్, కామ్రేడ్ మిట్టపల్లి వెంకట్ స్వామి మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని మందమర్రి,బెల్లంపల్లి, శ్రీరాంపూర్, డివిజన్లలో ఏఐటీయూసీ విజయం సాధించడంతో విజయహెూత్సర్యాలీ నిర్వహించినట్లు వారు తెలిపారు, గుర్తింపు ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేస్తామని అన్నారు. నూతన బొగ్గు గనుల ఏర్పాటు, కార్మికులకు సమస్యలు సింగరేణి యాజమాన్యం తో చర్చించి సమస్యల పరిష్కరంకు కృషి చేస్తామని, అన్నారు ప్రభుత్వంతో మాట్లాడి కార్మికుల సొంత ఇంటికల నెరవేర్చేవిధంగా అడుగులు వేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ , బ్రాంచి ఇంచార్జ్ చిప్ప నరసయ్య,బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ , బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బియ్యాల వెంకట్ స్వామి, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రెటరీ దాసరి తిరుపతి గౌడ్, ఏరియా హాస్పిటల్ ఫిట్ కార్యదర్శి డిఆర్ శ్రీధర్, కాసిపేట్ 1 ఫిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ,ఆడపు రాజమౌళి, గొల్ల శ్రీనివాస్, మంతెన రమేష్, కొంకుల రాజేష్ , బియ్యాల ఉపేందర్, పుట్ట శ్రీనివాస్, కే అశోక్, ఎం రమేష్, గుండా చంద్ర మాణిక్యం, బొంతు లక్ష్మీనారాయణ, బొంకూరి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సంజీవ రావు ఆశ నిర్మల దంపతులను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు




**బెల్లంపల్లి టౌన్ ,డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్**

చెన్నూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సంజీవ రావు ఆశ నిర్మల దంపతుల షష్టిపూర్తి, ఆశ నిర్మల జన్మదినం సందర్భంగా ఆదివారం వారి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరీ స్వామి,మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు,వారివెంట డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి గెల్లి జయరాం యాదవ్, బ్లాక్ ప్రెసిడెంట్ అధ్యక్షులు మహమ్మద్ అఫ్జల్, యువజన కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా సోషల్ మీడియా కో'ఆర్డినేటర్ బాలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక మార్గంలో మానసిక ప్రశాంతత

**ఆదిలాబాద్ డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్**

మురళీకృష్ణ ఆలయంలో సుందర సత్సాంగ్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మీ అందరి సహకారంతో మీరూ చేసిన ప్రార్ధనాలతో నేను ఎమ్మెల్యే అయ్యాను అని అన్నారు.మనిషి ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణిస్తే అన్ని సమస్యలపై పరిష్కారాలు దొరుకుతాయని అన్నారు.గురువు ఆధ్వర్యంలో చేసే సాధనకు కచ్చితంగా ఫలితం లభిస్తుంది అన్నారు.ఎమ్మెల్యే అయిన తరువాత హైదరాబాద్ వెళ్ళిన సందర్భంలో పూజ్య గురూజీ జన్మదిన వేడుకలు జరుగుతున్నాయని తెలిసిన వెంటనే ఆయన దర్శనం చేసుకోవాలన్న ఉద్దేశ్యంతో అన్ని అపాయింట్మెంట్ లు క్యాన్సల్ చేసి ఆశరమానికి వాళ్ళను గురువు దర్శనభాగ్యం కలిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# షిర్డీ పల్లకి సేవలో బెల్లంపల్లి సాయిబాబా ఆలయ భక్తులు



**బెల్లంపల్లి టౌన్ ,డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్**

షిర్డీ పల్లకి సేవలో బెల్లంపల్లి షిర్డీ సాయి బాబా భక్తులు, సుమారు 300 మంది భక్తులు పల్లకి సేవలో పాల్గొన్నారు.షిర్డీలో పల్కి నివార్ నుండి కండోబా ఆలయం మీదుగాఆట పాటలతో,బాజా బజంత్రీలతో సాయి బాబా పల్లకితో షిర్డీ సాయిబాబామందిరానికి చేరుకున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగానే, ఈ సంవత్సరం కూడా షిర్డీ సాయి బాబా ను దర్శించుకుని,నూతన సంవత్సరంలో నూతనంగా గెలిచిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు మంత్రి పదవి వచ్చి నియోజక వర్గ ప్రజలు ప్రజలందరు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలలు ప్రసాదించాలని,సాయి నాదున్ని ప్రార్ధించినట్లు వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి షిర్డీ సాయి బాబా ఆలయ ఛైర్మన్ ఆవునూరి దుర్గయ్య,కమిటీ సభ్యులు, కుప్పు స్వామి,కుంభాల రాజేష్,శ్రీనివాస చారి,నంది అన్వేష్,ఎనగందుల చరణ్,సాయీశ్వర్,అజయ్,మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్‌ను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ నియోజవర్గం ఇంచార్జ్

## -రోగులను పరామర్శించి అందుతున్న వైద్యసేవలపై ఆరా



**ఆదిలాబాదు టౌన్ ,డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలపై ఆ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి ప్రత్యేక దృష్టిసారించారు.ఇవాళ జిల్లాకేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిని కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు.ఆయా వార్డులను పరిశీలించి అక్కడ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు.వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.ఏమైన ఇబ్బందులు ఉన్నాయా అంటూ అడిగితెలుసుకున్నారు.రిమ్స్ డైరెక్టర్‌తోపాటు వైద్యులను అందిస్తున్న వైద్యసేవలపై అడిగారు.డైరెక్టర్ ఛాంబర్‌లో జైసింగ్ రాథోడ్‌తో మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు.రిమ్స్ ఆసుపత్రిని ఇంకా అత్యున్నత వైద్యకేంద్రంగా మార్చి రోగులకు, ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గిమ్మ సంతోష్, రఫీక్,తిరుమల్‌రెడ్డి,భూరే సురేష్, ధూపే శంకర్,ఎల్మ రామ్‌రెడ్డి,గడ్డం రామ్‌రెడ్డి,సమీ ఉల్లాఖాన్, మహమూద్,రంగినేని కిషన్ రావు, తదితరులు పాల్గొన్నారు.